# కారు హోరు.. ప్రచారం జోరు



దుబ్బాక టౌన్ : దుబ్బాకలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ వనిత,

దుబ్బాక టౌన్, నవంబర్ 4 : దుబ్బాక మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, స్వచ్ఛందంగా ప్రజలు ముందుకొచ్చి బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలోని 6,18 వార్డులతోపాటు లచ్చపేట, చేర్వాపూర్ వార్డుల్లో పార్టీ శ్రేణులు శనివారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు ప్రస్తుతం మ్యానిఫెస్టోలోని పథకాల వివరాలను తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజల నుంచి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తున్నట్లు తెలిపారు. మరోసారి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్‌కు అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆస యాదగిరి, మూర్తి సంధ్యారాణీశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, నాయకులు రొట్టె రాజమౌళి, వడ్లకొండ శ్రీధర్, ఆకుల దేవేందర్, బండి రాజు, అధికం బాలకిషన్‌గౌడ్, భూ పాల్, బట్టు ఎల్లం, పర్సకృష్ణ, పిట్ల స్వామి, శ్రీరాం సంగీత, దేవుని రాజు, గోనె మధు, ఎండీ సలీం, అల్తాఫ్, బాబా, గౌస్, జాంగీర్, సాధిక్, రేపాక పుష్ప, అరుణ, జాకీర్‌హుస్సేన్, రాజేశ్వరి, భూమ య్య, శ్రీను, విష్ణు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 4 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఎత్తులను చిత్తు చేసి దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని బీఆర్‌ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బోయ శ్రీనివాస్ అన్నారు. శనివారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంతోపాటు భూంపల్లి, బేగంపేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 70 ఏండ్లుగా పాలించిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు ఏ ఒక్క పనిని కూడా చేయలేదన్నారు. ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మకుండా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు పోతారం అనసూయప్రతాప్, ఉపసర్పంచ్ ప్రభాకర్, బీఆర్‌ఎస్ నాయకులు నరేశ్, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఎంపీ



మిరుదొడ్డి: లక్ష్మీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 4 : దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని ఎంపీపీ గజ్జల సాయిలు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, నంట బాపురెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని లక్ష్మీనగర్, ధర్మారం గ్రామ సర్పంచులు పిట్ల సత్యనారాయణ, గూళ్ల పుష్ప బాగులుతో కలిసి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ముందు ప్రతిపక్ష నాయకులు బెంబేలెత్తడం తప్పదన్నారు. ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని పేర్కొన్నారు. మాయమాటలు చెప్పే బీజేపీ, కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మరని చెప్పారు. గ్రామాల అభివృద్ధిని కాంక్షించే బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, ఎంపీటీసీ చెప్యాల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు తీపిరెడ్డి దుర్గారెడ్డి, బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకులు సిద్ధి భూపతిగౌడ్, శివకుమార్, చంద్రారెడ్డి, భూపాల్ రెడ్డి, రాజు, దుర్గారెడ్డి, మైసయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో విద్యనభ్యసించాలి

మిరుదొడ్డి, నవంబర్ 4 : విద్యార్థులు చిన్ననాటి నుంచి నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని విద్యనభ్యసించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు టిఫిన్ పెట్టారు. సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్య అందుతున్నదన్నారు. చిన్నారులకు అర్థమయ్యే విధంగా సరళమైన పదాలతో విద్యాబోధనలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ టిఫిన్స్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభుదాస్, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుబ్బాక గడ్డ.. బీఆర్‌ఎస్ అడ్డా

- ఇంటింటా సీఎం కేసీఆర్ పేరు..
- ప్రతిఒక్కరి నోటా ప్రభాకర్‌రెడ్డి మాట..
- బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం



దుబ్బాక మున్సిపాలిటీ చేర్వాపూర్‌లో భవన నిర్మాణ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, నాయకులు

దుబ్బాక, నవంబర్ 4 : గ్రామంలో ఎవ్వరినీ కదలించిన వారి నోటా వచ్చేది బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం గురించే చర్చ కొనసాగుతున్నది. దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో గులాబీ సైన్య దూసుకెళ్తుతున్నది. ఓ దుండగుడు చేతిలో హత్యాయత్నానికి గురైన బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ప్రజలు ఆరా తీస్తున్నారు. ఆయన త్వరగా కోలుకుని ప్రజల వద్దకు రావాలని కోరుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి లేకపోవడంతో నియోజకవర్గం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారు. కులమత, రాజకీయలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన సీఎం కేసీఆర్ సర్కారు ఘనతను బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రజలకు తెలియజేస్తున్నారు. దుబ్బాకలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, ఉద్యమ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు దృఢసంకల్పంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారంతోపాటు ఓటరు దేవుళ్లను దర్శించుకునేందుకు ఎన్నో పాట్లు పడుతున్నారు. ఇడ్లలో లేకపోతే వారెక్కడుంటే అక్కడికి వెళ్లి ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. ఆసరా పింఛన్ల నుంచి రైతుబంధు, బీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్‌తో లబ్ధిపొందిన ప్రతిఒక్కరినీ కలుస్తూ మరోసారి కేసీఆర్ సర్కారును ఆశీర్వాదించాలంటూ కోరుతున్నారు. శనివారం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి పార్టీ శ్రేణులమంతా అండగా ఉన్నామంటూ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో సాధించిన ప్రగతి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కవ్వింపు చర్యలకు పాల్పడినా... బీఆర్‌ఎస్ శ్రేణులు వాటిని లెక్కచేయకుండా ప్రజల మద్దతును కూడగట్టుకుంటున్నారు. అధిష్ఠానం సూచనలతో గులాబీ శ్రేణులు తమ అభ్యర్థి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా క్రమశిక్షణతో ప్రచారంలో మునిగిపోయారు. దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారంలో గులాబీ సైన్యం జోరుగా పాల్గొంటుంది.

# దుబ్బాకలో ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ శ్రేణులు



దుబ్బాక : ఆరెపల్లిలో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దుబ్బాక, నవంబర్ 4 : ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని, మన కేసీఆర్ సారును హ్యాట్రిక్ సీఎంగా చేసుకుందామని బీఆర్‌ఎస్ దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. శనివారం దుబ్బాక మండలం ఆరెపల్లి, గంభీర్‌పూర్, శిలాజీనగర్, వెంకటగిరి తండా, టేకుల తండాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రలు పన్నినా బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. రైతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఓ పక్క అభివృద్ధి.. మరో పక్క సంక్షేమ పథకాలతో ప్రజారంజక పాలనందించిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కిందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ పార్టీ అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేస్తున్నాయని వివరించారు. దుబ్బాకలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందన్నారు. గత ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటేసి మోసపోయామని, మళ్లీ ఆ గోస పడొద్దని ప్రజలకు సూచించారు. దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని, ఉద్యమ గడ్డ సత్తాను మరోసారి చాటాలని పిలుపునిచ్చారు. మృదుస్వభావి, నిస్వార్థ నాయకుడైన కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని, దుబ్బాకను అన్నిరంగాలలో అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మాధవి, సర్పంచులు భాస్కర్, శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, అంజిరెడ్డి, నారాగౌడ్, రాజయ్య, శ్రీనివాస్, సద్ది రాజిరెడ్డి, నరేశ్ నర్సింహులు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ బీజేపీలో అసమ్మతి గళం

**పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని బీజేపీ సీనియర్ల ఆగ్రహం**

రాయపోల్, అక్టోబర్ 4 : మండలంలోని బీజేపీ సీనియర్లు భగ్గుమంటున్నారు. పార్టీ విధాలు నచ్చకపోవడంతో రాయపోల్ మండల బీజేవైఎం అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తన అనుచరులతో గులాబీ గూటికి చేరుకున్నారు. పార్టీలో తమకు గుర్తింపు ఇవ్వకపోవడంతోపాటు ఎమ్మెల్యే రఘునందన్‌రావు కొత్తగా వచ్చినవారికి ప్రాధాన్యత ఇవ్వడంతో మండల బీజేపీ సీనియర్ నాయకులు గల్వా ఉపేందర్‌రెడ్డి నాయకత్వంలో 50 మంది బీజేపీ సీనియర్ నాయకులు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌లో హాల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రఘునందన్‌రావు గెలుపు కోసం ఉపఎన్నికలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలేదని బీజేపీ శ్రేణు లు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ నాయకులు భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తల తో చర్చించారు. తమకు గుర్తింపులేని పార్టీలో ఉండడం కంటే మరో పార్టీని చూసుకోవాల్సిందేనని కార్యకర్తలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అసమ్మతి బీజేపీ నాయకులు త్వరలోనే ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. దీంతో రాయపోల్ మండలంలో బీజేపీకి షాక్ తగులుతుందని ప్రజలు భావిస్తున్నారు.



చర్చించుకుంటున్న బీజేపీ నాయకులు

## కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు తథ్యం

రాయపోల్, నవంబర్ 4 : ఎన్నికల్లో దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం తథ్యమని బీఆర్‌ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం గోవిందాపూర్, కోనాయపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ మల్లేశంగౌడ్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.